
పాఠం

# 18. నాయనా... పులి



అనగనగా ఒక ఊరిలో
పెద్ద రైతు రాజయ్య
అతని కొడుకు లింగయ్య
అల్లరి పిలగాడయ్య


గొర్రెల మందల తోలుక
అయ్యతో అడవికి వచ్చె
బుద్ధులు చెప్పిన అయ్య
పులివస్తే పిలువమనె

నాయనా పులి వచ్చెనంటు
అయ్య నాట పట్టించె
ఒకటి కాదు రెండు కాదు
మూడుసార్లు అట్లచేసె



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA



రాజయ్య కోపగించి
రుసరుసమని వెళ్ళిపోయె
రయ్యిమని పులి వచ్చి
గొర్రెపిల్ల నెత్తుకెళ్లె

వణుకుతు లబలబలాడుతు
అయ్యను దీనంగ పిలిచె
అబద్ధాలు ఆడనని
అప్పుడె మనసులో తలచె

SCERT TELANGANA

## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

(ఆ) గేయకథను సొంత మాటల్లో చెప్పండి.

(ఇ) గొర్రెల మందల వంటి ఇతర మందల గురించి చెప్పండి.


(ఈ) ఈ గేయకథలో చివరకు లింగయ్య ఏమని అనుకున్నాడు?

## చదువడం

(అ) గేయం చదువండి, జతపరచండి.



| | |
|---|---|
| 1. రైతు | మంద |
| 2. గొర్రెల | అల్లరి పిలగాడు |
| 3. అబద్ధాలు | రాజయ్య |
| 4. అడవి | ఆడను |
| 5. లింగయ్య | పులి |



(ఆ) పాఠం చదువండి. కింది వాక్యాల్లో తప్పు (✗), ఒప్పు (✓) లను గుర్తించండి.

1. లింగయ్య రాజయ్య కొడుకు. (   )
2. గొర్రెల మందను కాపలా కాసినది రాజయ్య. (   )
3. పులివస్తే పిలువమని చెప్పింది లింగయ్య. (   )
4. మూడు సార్లు నాయనను పిలిచాడు. (   )
5. పులి గొర్రెపిల్లను తీసుకొని పోయింది. (   )

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

(ఇ) **కింది వాక్యాలు చదువండి. వరుస క్రమంలో రాయండి.**

| | |
|---|---|
| తల దువ్వుకోవాలి | ఉదా: పొద్దున్నే లేవాలి. |
| పొద్దున్నే లేవాలి | ........................ |
| అన్నం తినాలి | ........................ |
| ఉతికిన బట్టలు వేసుకోవాలి | ........................ |
| పండ్లు తోముకోవాలి | ........................ |
| సమయానికి బడికి పోవాలి | ........................ |
| స్నానం చేయాలి | ........................ |



## రాయండి

(అ) **పాఠం చదువండి. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. లింగయ్య తండ్రిని ఎట్లా ఆట పట్టించాడు?

........................................................................

........................................................................

........................................................................

2. లింగయ్యలో మార్పు ఎట్లా వచ్చింది?

........................................................................

........................................................................

........................................................................

(ఆ) **'జంట' అంటే రెండు. ఇట్లా జంటగా ఉండే పదాలు రాయండి.**



ఉదా: కండ్లు ........................ ........................ ........................

........................ ........................ ........................

SCERT TELANGANA

(ఇ) కింది బొమ్మ చూడండి. కొన్ని పదాలు రాయండి.



______________________ ______________________

______________________ ______________________

______________________ ______________________

పై పదాలతో వాక్యాలు రాయండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

(ఈ) కింది వాటిలో దేనికి ఏదంటే భయమో రాయండి.

పిల్లి, ఎలుక, కప్ప, పాము, దొంగ,



ఉదా: పిల్లికి కుక్క అంటే భయం.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................



## సృజనాత్మకత

కింది బొమ్మలు చూడండి. కథ రాయండి.




ఒకరోజు కాకికి చాలా దాహం అయింది. నీటికోసం చూసింది. ఒకచోట ఒక ..........

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

SCERT TELANGANA